

ప్రజా న్యూస్

— నెటవర్క్ —

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక ||



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 181,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,బుధవారం, తేదీ : 04-11-2026

ఖరామ మందిరం విరాళాల చోరీ కేసును నీరుగార్చే ప్రయత్నం

సుప్రీం కోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలి

అయోధ్య రామ మందిరం విరాళాల చోరీపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర విచారణ జరపాలని కాంగ్రెస్ తరఫున జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.



ఢిల్లీ : అయోధ్య శ్రీరామ జన్మభూమి ఆలయానికి భక్తులు సమర్పించిన విరాళాల చోరీ కేసులో బీజేపీ నేతృత్వంలోని ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ మండిపడింది. ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ పూర్తయిందని, 8 మందిపై ఛార్జ్ షీట్ దాఖలు చేశామని ప్రభుత్వం ప్రకటించడాన్ని ప్రశ్నించింది. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జి జైరాం రమేశ్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఆలయ ట్రస్టులో కీలక బాధ్యతలు నిర్వహించిన ఉన్నతాధికారుల పాత్రను పరిశీలించకుండానే కేసును ముగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని, ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర, నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం రోజు ఆయన ఎక్స్‌లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. పార్లమెంట్ స్పెషల్ సెషన్, నియోజకవర్గాల పునర్విభజన అంశంపైనా ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. మిగతా..2లో

ఇరు దేశాల మధ్య సంబంధాలు కాలపరీక్షకు తట్టుకుని నిలబడ్డాయ్



★ భారత్‌తో సంబంధాల గురించి ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి కీలక వ్యాఖ్యలు చేశారు.

★ ఇరు దేశాల సంబంధాలు కాలపరీక్షకు నిలబడ్డాయని తెలిపారు.

వందలాది చిన్న సిటీలను

అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి

❖ దేశంలోని వందలాది చిన్న పట్టణాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

❖ పుణె మెట్రో ప్రాజెక్టు ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈకీలక వ్యాఖ్యలు చేశారు.



ఢిల్లీ: మన దేశంలోని వందలాది చిన్న పట్టణాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదని, దేశ ఆర్థిక కార్యకలాపాలకు అవి ప్రధాన కేంద్రాలని ఆయన నొక్కి చెప్పారు. రూ.21,800 కోట్లతో నిర్మించిన పుణె మెట్రో ప్రాజెక్టును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. పింక్ లైన్ అని పిలిచే పూణె మెట్రో లైన్ 3ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఆయన పట్టణాభివృద్ధి గురించి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా..2లో

హైదరాబాద్‌లో అమిత్ షాను కలిసిన చిరంజీవి, రామ్ చరణ్



- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చిరంజీవి, రామ్ చరణ్ భేటీ
- ఏఐ డీప్‌ఫేక్, మార్ఫింగ్ సమస్యపై అమిత్ షాకు వివరించిన వైనం
- కఠిన చట్టాలు తెస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని అమిత్ షా హామీ
- ఈ అంశంపై లిఖితపూర్వక వినతిపత్రం ఇవ్వాలని చిరంజీవికి సూచన
- సమన్వయ బాధ్యతలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి అప్పగింత

హైదరాబాద్ : కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై సీఎం రేవంత్ సమీక్ష..

ముంపు భూములకు పరిహారంపై స్పష్టత

- తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు.
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం..
- ప్రాజెక్టు పురోగతి, మహారాష్ట్రతో సమన్వయం, ముంపు సమస్యలు, పరిహారం తదితర అంశాలపై చర్చించారు.



హైదరాబాద్: తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం.. ప్రాజెక్టు పురోగతి, మహారాష్ట్రతో సమన్వయం, ముంపు సమస్యలు, పరిహారం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రాజెక్టు కారణంగా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గతంలో రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందాలు, ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని కీలక పత్రాలను ఆ రాష్ట్ర అధికారులకు అందజేయాలని రేవంత్ స్పష్టం చేశారు. అలాగే, ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. పరిహారం చెల్లింపుల కోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో మిగతా..2లో

కేసీఆర్ హయాంలో తెలంగాణ సొత్తును కొల్లగొట్టారు..

మంత్రి పొంగులేటి ధ్వజం



- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు.

ఖమ్మం జిల్లా, నవంబరు 3 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళ్లు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. వారి స్వార్థానికి, స్వలాభానికి రాష్ట్ర సొత్తును ఆ దొరలు కొల్లగొట్టి, ప్రజలను పేదవాళ్లుగా చేశారని ఆగ్రహించారు. (మంగళవారం) ఖమ్మం రూరల్ మండలం మిగతా..2లో

పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ కైవసం.. 13,875 ఓట్ల మెజారిటీతో భారీ గెలుపు



ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి దూసుకుపోతోంది. వైసీపీపై ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ కూటమి అభ్యర్థులు విజయ ఢంకా మోగిస్తున్నారు. ఇప్పటికే అనేక మున్సిపాలిటీలను సొంతం చేసుకున్న టీడీపీ.. తాజాగా పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్నీ కైవసం చేసుకుంది.

కడప జిల్లా: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి దూసుకుపోతోంది. వైసీపీపై ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ కూటమి అభ్యర్థులు విజయ ఢంకా మోగిస్తున్నారు. ఇప్పటికే అనేక మున్సిపాలిటీలను సొంతం చేసుకున్న టీడీపీ.. తాజాగా పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్నీ దక్కించుకుంది. మిగతా..2లో

సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ



సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాలు జరగకముందే అడ్డుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాగాళ్లకు చెక్‌పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

హైదరాబాద్, నవంబరు 3 : సైబర్ నేరాల నియంత్రణకు జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాలు జరగకముందే అడ్డుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాగాళ్లకు చెక్‌పెట్టేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈరోజు (మంగళవారం) 14 రాష్ట్రాల సైబర్ పోలీసు అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డీజీపీ కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లో జరిగిన జాయింట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ సమావేశంలో మిగతా..2లో

తీరం దాటిన 'మురసు' తుపాను - కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలులు




- మురసు తుపాను ఒంగోలు సమీపంలో ఇవాళ ఉదయం తీరం దాటింది.
- ఈ క్రమంలో కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలుల వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

అమరావతి : రాష్ట్రాన్ని మురసు తుపాను వణికిస్తోంది. ఒంగోలు సమీపంలో ఇవాళ ఉదయం తీరం దాటింది. అలానే ఈ తీవ్ర తుపాను క్రమంగా బలహీనపడుతోంది. ఈ క్రమంలో కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలుల వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

స్థానిక ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి..

ఇది సుపరిపాలనకు దక్కిన విజయం

- స్థానిక ఎన్నికల ఫలితాలపై స్పందించిన సీఎం చంద్రబాబు
- సుపరిపాలనను చూసే ప్రజలు కూటమికి ఓటేశారని వెల్లడి
- రాజకీయాల కన్నా ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత అని ఉద్ఘాటన
- అమరావతి, పోలవరం పనులను వేగవంతం చేశామని వివరణ
- ప్రజలు మెచ్చే పాలన అందించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ



అమరావతి: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు స్పందించారు. వెలువడుతున్న ఫలితాల్లో అధికార కూటమి స్పష్టమైన ఆధిక్యం దిశగా పయనిస్తోందని తెలిపారు. సాయంత్రానికి పూర్తిస్థాయి ఫలితాలు వెలువడి, మరింత స్పష్టత రానుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎన్నికల ఫలితాలు తమ ప్రభుత్వ సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని ఆయన అభివర్ణించారు. "మేం చేస్తున్న సుపరిపాలనను మెచ్చి, మా పనితీరును గమనించే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారు. 'గుడ్ పాలిటిక్స్, గుడ్ గవర్నెన్స్' అనేదే నా ప్రాధాన్యత. రాజకీయమా, ప్రజల సమస్యల పరిష్కారమా అంటే.. మిగతా..2లో

పిఠాపురం మున్సిపాలిటీలో జనసేన హవా..

ఒక స్థానంలో టీడీపీ రెబెల్ గెలుపు!



- పిఠాపురం మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఆధిక్యం
- ఇప్పటి వరకు వెలువడిన ఎనిమిది వార్డుల ఫలితాలు
- రెండు చోట్ల స్వతంత్ర అభ్యర్థుల గెలుపు

అమరావతి: పిఠాపురం మున్సిపల్ ఎన్నికల్లో జనసేన సత్తా చాటుతోంది. మొత్తం 36 వార్డులకు గాను ఇప్పటి వరకు 8 వార్డుల్లో ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో జనసేన 4, టీడీపీ ఒక స్థానంలో జయకేతనం ఎగురవేశాయి. ఒక వార్డులో టీడీపీ రెబెల్ అభ్యర్థి గెలుపొందారు. రెండు స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. టీడీపీ రెబెల్ అభ్యర్థి గెలుపు స్థానికంగా సంచలనంగా మారింది.

వార్డుల వారీగా విజేతల వివరాలు: మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

పిఠాపురం మున్సిపాలిటీలో జనసేన హవా..

ఒక స్థానంలో టీడీపీ రెబెల్ గెలుపు!

1వ వార్డు – వజ్రపు వెన్నెల (స్వతంత్ర అభ్యర్థి)
2వ వార్డు – కామేశ్వరి (టీడీపీ)
3వ వార్డు – బొజ్జ వెంకటేశ్వరరావు (జనసేన)
5వ వార్డు – కొత్తపల్లి పద్మ (జనసేన)
6వ వార్డు – శిరీష (జనసేన)
7వ వార్డు – కరణం రుద్రయ్య (జనసేన)
8వ వార్డు – పాలికా పద్మరాణి (స్వతంత్ర అభ్యర్థి)
9వ వార్డు – మోర్తా చిన్నపండు (టీడీపీ రెబెల్).

తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై సీఎం రేవంత్ సమీక్ష..

ముంపు భూములకు పరిహారంపై స్పష్టత

అందుబాటులో ఉంచుతామని రేవంత్ స్పష్టం చేశారు. ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సర్వే నిర్వహించినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. సర్వే ప్రక్రియకు అవసరమైన సహకారం అందించాలని, మహారాష్ట్ర అధికారులకు ఎప్పటికప్పుడు పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులను ఆజ్ఞాపించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో అంతరాష్ట్ర సమన్వయానికి ప్రాధాన్యత ఇస్తూ, మహారాష్ట్రతో చర్చలను నిరంతరం కొనసాగించాలని సీఎం సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై స్పష్టతతో ముందుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో తుమ్మిడిహట్టి బ్యారేజ్ ప్రాజెక్టుకు సంబంధించి మహారాష్ట్రతో చర్చలు, ముంపు భూముల సర్వే, పరిహారం చెల్లింపు అంశాలు మరోసారి ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

హైదరాబాద్‌లో అమిత్ షాను

కలిసిన చిరంజీవి, రామ్ చరణ్

సోమవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. బీజేపీ మహా పాదయాత్రలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన అమిత్ షాను, బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో వారు కలిశారు. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న ఓ తీవ్రమైన సమస్యను చిరంజీవి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం సినీ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఏఐ టెక్నాలజీని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. డీప్‌ఫేక్, మార్ఫింగ్ ద్వారా అసభ్యకరమైన, అభ్యంతరకరమైన కంటెంట్‌ను సృష్టిస్తున్నారని, దీనివల్ల కళాకారులు, ముఖ్యంగా నటీమణులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని వివరించారు. టాలీవుడ్‌తో పాటు యావత్ భారత సినీ పరిశ్రమ తరఫున ఈ సమస్యపై కఠినమైన చట్టాలు తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు. చిరంజీవి చెప్పిన విషయాలను అమిత్ షా సావధానంగా విన్నారు. ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న ఆయన, దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. టెక్నాలజీని దుర్వినియోగం చేసి కళాకారులు, మహిళల గౌరవానికి భంగం కలిగించే వారిపై కఠినమైన మార్గదర్శకాలు, శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ విషయంపై పూర్తి వివరాలతో లిఖితపూర్వక వినతిపత్రం సమర్పించాలని చిరంజీవికి అమిత్ షా సూచించారు. దీనికి సంబంధించిన సమన్వయ బాధ్యతలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి అప్పగించారు. హోంమంత్రి సానుకూలంగా స్పందించడంపై చిరంజీవి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకునే చర్యలతో చిత్ర పరిశ్రమకు త్వరలోనే ఊరట లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ భేటీలో చిరంజీవి అమిత్ షాను శాలువాతో సత్కరించి, మెమెంటోను బహూకరించారు.

పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ కైవసం..

13,875 ఓట్ల మెజారిటీతో భారీ గెలుపు

13,875 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గీతాకుమారి ఘన విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి వైఎస్ ప్రమీలను చిత్తు చేస్తూ ఆమె గెలుపొందారు. మొత్తం 40 వార్డుల్లో 34 చోట్ల టీడీపీ, 2 చోట్ల బీజేపీ, 3 చోట్ల వైసీపీ, 1 చోట జనసేన అభ్యర్థులు గెలుపొందారు. కాగా, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరడం చర్చనీయాంశంగా మారింది. దీంతో కూటమి శ్రేణులు స్థానికంగా పెద్దఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. మరోవైపు, కడప జిల్లాలో ఇప్పటికే బద్వేల్, రాజంపేట, రాయచోటి, మైదుకూరు మున్సిపాలిటీను టీడీపీ కైవసం చేసుకుంది. ఎర్రగుంట్ల మున్సిపాలిటీని బీజేపీ గెలుచుకుంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని కూటమి పార్టీల్లో ఉత్సాహం నెలకొంది. ఆయా ప్రాంతాల్లో నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

సైబర్ నేరాల నియంత్రణకు

జాతీయ స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ

డీజీపీ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కేంద్ర హోంశాఖ సమన్వయంతో ఎ+జూదీ అధికారులు ఈ సమావేశం నిర్వహించారు.

ఆర్ఐఎల్ మార్కెట్ క్యాప్ రూ.1.8 లక్షల కోట్లు అప్

సైబర్ నేరం వ్యవస్థీకృత నేరంగా మారింది: డీజీపీ

14 రాష్ట్రాల నుంచి 45 మంది పోలీసు, దర్యాప్తు అధికారులు హాజరయ్యారు. ఈ భేటీలో జున, జదీ×, =దీ×, ణతీ సహా 11 కేంద్ర సంస్థల ప్రతినిధుల పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాల ఫిర్యాదులు 24 శాతం పెరిగినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో మాత్రం సైబర్ నేరాల ఫిర్యాదులు 3 శాతం తగ్గాయని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వివరించారు. ప్రధాని కార్యాలయం నిర్వహించిన గత రెండు సమీక్షల్లో తెలంగాణకు మొదటి స్థానం వచ్చిందని చెప్పుకొచ్చారు. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ పనితీరును డీజీపీ సీవీ ఆనంద్ వివరించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై డీజీపీ కీలక వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరం ఇప్పుడు వ్యవస్థీకృత నేరంగా మారిందని తెలిపారు.

దేశవ్యాప్తంగా ఏకీకృత చర్యలు అవసరం..

నేరం జరిగిన తర్వాత డబ్బు రికవరీ చేయడం కాదని.. నేరం జరగకముందే అడ్డుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. నేరగాళ్లకు బాధితులు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు అందకుండా చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణకు దేశవ్యాప్తంగా ఏకీకృత చర్యలు అవసరమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సమావేశంలో వచ్చిన సిఫార్సులను ఢిల్లీకి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు. సైబర్ నేరాల నివారణ, అంతరాష్ట్ర ముఠాలను కట్టడి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. మహిళలు, పిల్లలపై జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు.

మ్యూల్ బ్యాంకు ఖాతాలను నియంత్రించాలి..

ఏఐ ఆధారిత నేరాల గుర్తింపు, మ్యూల్ బ్యాంకు ఖాతాలను నియంత్రించాలని డీజీపీ సూచించారు. బ్యాంకులు, టెలికాం, డిజిటల్ వేదికల సమన్వయంతో ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. సైబర్ నేరగాళ్లపై ఉమ్మడి అంతరాష్ట్ర ఆపరేషన్లు నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. నోడల్ అధికారులు, ప్రత్యేక ఎస్కలేషన్ ప్రోటోకాల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలపరిమితితో కూడిన కార్యాచరణ కోసం ఓ ప్రణాళికను రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

ఒకే వేదికపై ఎప్పుడూ నిరసనలంటే ఎలా?'

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

పండుగల సీజన్‌లో నిరసనల పేరుతో ఒకే ప్రాంతాన్ని నిరవధికంగా ఆక్రమించుకోవడానికి వీల్లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆందోళనలు చేపట్టేందుకు ప్రతి ఒక్కరికీ హక్కు ఉన్నప్పటికీ, వాటికి నిర్దిష్ట సమయంతోపాటు కాలపరిమితి ఉండాలని పేర్కొంది. రైతులు, జర్నలిస్టులు, ఇతర వర్గాల వారు కూడా తమ సమస్యలపై నిరసన తెలిపేందుకు అవకాశం ఉండాలని వ్యాఖ్యానించింది. దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కొనసాగుతున్న ఆందోళనల వల్ల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని వ్యాపార సంఘాలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా మంగళవారం నాడు న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సీఈసీకి వ్యతిరేకంగా, ఓట్ చోరీ ఆరోపణలపై ప్రతిపక్షాలు చేపట్టిన నిరసనల కారణంగా పండుగల సమయంలో వ్యాపారాలు నష్టపోతున్నాయని వ్యాపార సంఘాలు ఇటీవల కోర్టును ఆశ్రయించాయి. ఆందోళనలను నిలిపివేయాలని, పండుగల సీజన్‌లో నిరసనలపై ఆంక్షలు విధించాలని కోరాయి. ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం, కేంద్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేసింది.

'ఒకే వేదికపై ఎల్లకాలం నిరసనలు ఎలా?'

విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక నిరసన కోసం కేటాయించిన ప్రాంతాన్ని ఎల్లకాలం ఒకే వర్గం ఆధీనంలో ఉంచుకోవడానికి వీల్లేదని అన్నారు. అలా అయితే ఇతర సమస్యలపై ఆందోళనలు చేయాలనుకునే రైతులు, జర్నలిస్టులు, ఇతర వర్గాలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే వాటికి నిర్దిష్ట సమయం, కాలపరిమితి ఉండాలని స్పష్టం చేశారు. నిరసనలకు అనుమతి ఇచ్చినంత మాత్రాన ఆ ప్రాంతాన్ని నిరవధికంగా ఆక్రమించుకోవడానికి అవకాశం ఇచ్చినట్లు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఒక నిరసనకు కేటాయించిన సమయం ముగిసిన తర్వాత ఇతర వర్గాలకు కూడా ఆ ప్రాంతాన్ని వినియోగించుకునే అవకాశం ఉండాలని

స్థానిక ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి.. ఇది సుపరిపాలనకు దక్కిన విజయం

మొదటి పేజీ తరువాయి

నేను ఎప్పుడూ సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం ఇస్తాను" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అర్నబ్ తుపాను సమయంలో మూడు రోజుల పాటు రాత్రింబవళ్లు సహాయక చర్యల్లోనే నిమగ్నమైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ.. "అనునిత్యం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికే పనిచేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఇప్పటికే వెలిగొండ ద్వారా నీటిని అందించాం. అమరావతి పనులు పరుగులు పెట్టిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో ధ్వంసమైన రోడ్లను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని తెలిపారు. అయితే, అన్ని సమస్యలు



పరిష్కరించామని చెప్పడం లేదని, వారసత్వంగా వచ్చిన కొన్ని సమస్యలు ఇంకా ఉన్నాయని ఆయన అంగీకరించారు. ప్రజలకు సేవలందించే విషయంలో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుంటామని హామీ ఇచ్చారు. కొందరు విమర్శలు చేస్తున్నా వాటిని పట్టించుకోకుండా ప్రజాసేవకే అంకితమయ్యామని చంద్రబాబు అన్నారు. "లబ్ధి పొందుతూ కూడా ఎగతాళి చేసేవారు ఉంటారు. కులాలు, మతాలు, మాకు ఓటు వేయని వారు అనే భేదాలు మేం చూడటం లేదు. అందరి కోసం పనిచేస్తున్నాం. ప్రజలు మెచ్చే పాలన అందించి, వారి ఇబ్బందులను దూరం చేయడమే మా లక్ష్యం" అని వివరించారు. ప్రజలు ఇదే విధంగా కూటమిని ఆశీర్వదించి, ప్రభుత్వానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తీరం దాటిన 'మురసు' తుపాను – కొన్ని గంటల పాటు భారీ వర్షాలు, ఈదురుగాలులు

మొదటి పేజీ తరువాయి

అప్రమత్తంగా ఉండాలని అధికారులను, ప్రజలను హెచ్చరించింది. సుమారు 7 గంటలపాటు 9 కిలోమీటర్ల వేగంతో తుపాను ముందుకు కదిలింది. ఉదయం మూడున్నర గంటల నుంచి ఐదున్నర గంటల మధ్య ఒంగోలు సమీపంలోని కొత్తపట్నం సమీపంలో తీరం దాటింది. నెల్లూరు – నర్సాపురం మధ్య ఒంగోలుకు సమీపంలో తీరాన్ని తాకిన ఈ తుపాను ఆ సమయంలో గంటకు 100 నుంచి 110 కి.మీ. వేగంతో గరిష్టంగా 120 కి.మీ. వేగంతో ఉరుములు, ఈదురుగాలులతో విరుచుకుపడింది. ప్రస్తుతం ఈ తుపాను దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతంలోనే ఉత్తర-వాయవ్య దిశగా పయనిస్తోంది. ఇవాళ ఉదయం మూడు గంటల సమయానికి తూర్పు దిశగా కేంద్రీకృతమై ఉంది. ఒంగోలుకు 30 కి.మీ, బాపట్లకు 40 కి.మీ, కావలికి 90 కి.మీ, మచిలీపట్నానికి 120 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. భూ ఉపరితలంతో రాపిడి, ఇతర వాతావరణ పరిస్థితుల కారణంగా తుపాను క్రమంగా బలహీనపడుతోంది. ఇవాళ సాయంత్రం 6 గంటలకు తుపాను మరింత బలహీనపడి తీవ్ర అల్పపీడనంగా మారుతుందని గంటకు 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో గాలి వీస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది. అలానే పశ్చిమ బంగాళాఖాతం, కోస్తాంధ్ర, రాయలసీమ, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో దట్టమైన మేఘాలు అలుముకున్నాయి. ఈ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. రంగంలోకి విపత్తు నిర్వహణ బృందాలు : తీరం వెంట సముద్రపు అలలు సాధారణం కంటే 0.5 నుంచి 1.0 మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడుతున్నాయి. ఇవి క్రమంగా తగ్గుముఖం పడతాయని ఐఎండీ వెల్లడించింది. ఒంగోలులో గాలి వేగం గంటకు 19 నాటికల్ మైళ్లుగా నమోదైంది. కావలి, నెల్లూరు, బాపట్ల ప్రాంతాలలోనూ మార్పులు నమోదయ్యాయి. తుపాను తీరాన్ని దాటినప్పటికీ, వర్షాలు, ఈదురుగాలుల ప్రభావం కొనసాగుతున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని అధికారులు సూచించారు. సహాయక చర్యల కోసం 24 విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగాయి. మురసు తుపాను ప్రభావంతో బాపట్ల జిల్లాలో అత్యధికంగా 56.95 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 10,805 మంది పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణులను ముందస్తు జాగ్రత్తగా సమీప వైద్య కేంద్రాలకు తరలించారు. ప్రాథమిక లెక్కల ప్రకారం 30,661 హెక్టార్ల వరి, 21,474 హెక్టార్ల పత్తి, 605



హెక్టార్ల మొక్కజొన్న పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు విద్యుత్ శాఖ ప్రత్యేక బృందాల ఏర్పాటు చేశారు. సాగునీటి చెరువులు, రిజర్వాయర్లు, దిగువ ప్రాంతాల్లో వరద పరిస్థితులపై నిరంతర పర్యవేక్షిస్తున్నారు. తెగిపడిన విద్యుత్ తీగలు, నేలకొరిగిన చెట్లు, నీటితో నిండిన రహదారులకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచిస్తున్నారు. బలహీనమైన ఇళ్లు, పూరిళ్లు, రేకుల షెడ్లలో నివసించే వారు అధికారుల సూచనల మేరకు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

కేసీఆర్ హయాంలో తెలంగాణ సొత్తును కొల్లగొట్టారు.. మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

ఏదులాపురం మున్సిపాలిటీ తెల్దారుపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.

మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తాం..

పొర్లు దండాలు పెట్టుకుంటూ ప్రతిపక్షాల నేతలు తమ ప్రభుత్వం గురించి విమర్శలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో రైతులు వరి సాగు వేస్తే ఉరే అన్నారని.. తమ ప్రభుత్వం అన్నదాతలు పండించిన పంటకు బోనస్ ఇచ్చి ఆదుకుందని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదింటికి సంక్షేమ



కార్యక్రమాలను అందజేస్తోందని వెల్లడించారు. తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. ఇప్పటికే 74 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. మళ్లీ మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తామని భరోసా కల్పించారు.

అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలి..

రాష్ట్రంలో 8 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలకు ఇచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు. 120 సంవత్సరాల క్రితం భూముల సర్వేలు జరిగాయని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి అంగుళం సర్వే చేసి భూములు ఉన్న వారికి పూర్తి భరోసా కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. పాలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో భూసర్వే చేయాలని కలెక్టర్‌ను ఆదేశించామని అన్నారు. మ్యాపులతో కూడిన సర్వేతో ఆధార్ ఎలా ఉందో.. భూదార్ కూడా అలానే ఉండేలా ప్రతి భూస్వామికి ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

వందలాది చిన్న సిటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి: ప్రధాని మోదీ పిలుపు

మొదటి పేజీ తరువాయి

దేవేంద్ర ఫడణవీస్ కూడా పాల్గొన్నారు. "మన పట్టణాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదు. అవి దేశ ఆర్థిక కార్యకలాపాలకు ప్రధాన కేంద్రాలు. మనం వందలాది చిన్న పట్టణాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ దార్శనికతను మనస్సులో ఉంచుకునే ఈ ఏడాది అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ను ఆమోదించాం. ఈ ఫండ్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1 లక్ష కోట్ల నిధులను అందిస్తోంది. రానున్న సంవత్సరాల్లో దేశంలోని పట్టణాలకు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే దీని లక్ష్యం. ఇందుకోసం స్థానిక సంస్థలు, ప్రైవేటు రంగానికి చెందిన సహచరులు ముందుకు రావాలని నేను కోరుతున్నాను. మనమందరం ఒక మిషన్ మోడ్ లో కలిసి పనిచేయాలి."

మెట్రోతో ప్రాంతాల మధ్య అనుసంధానం

కొత్తగా ప్రారంభించిన మెట్రో ప్రాజెక్టుల వల్ల పుణెలోని కొత్త, పాత ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. "పుణె మెట్రోలో మరొక లైన్ ఈ రోజు ప్రారంభం కావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. పదేళ్ల క్రితం, పుణెలో ఈ ప్రాజెక్టు మొదటి దశకు శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది. హింజావాడి, శివాజీనగర్ మధ్య మెట్రో సేవలు ప్రారంభం కావడంతో, పుణెలోని ఒక ప్రధాన ఐటీ హబ్ కు ఇప్పుడు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుంది. ఈ రోజు పనులు ప్రారంభమైన కొత్త లైన్ , పుణె పాత, కొత్త ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని మరింత పటిష్టం చేస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.

కీలక రంగాలకు కేంద్రంగా పుణె

భారతదేశం అభివృద్ధిలో పుణె పాత్రను హైలెట్ చేస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మహానగరం ఐటీ, ఆటోమోటివ్ , ఫార్మాస్యూటికల్స్ , స్టార్టప్ లు, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగాలకు కేంద్రంగా ఎదుగుతోందని అన్నారు. "ఈ రోజు పుణె నగరం వికసిత్ భారత్ శక్తిని చాటుతోంది. ఐటీ, ఆటోమోటివ్ , ఫార్మాస్యూటికల్స్ నుంచి స్టార్టప్స్, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగం వరకు అన్ని రంగాలకు కేంద్రంగా ఎదుగుతోంది. పుణె మన దేశ యువత కలలు, ఆకాంక్షల వేదిక. స్థానిక మెట్రో కనెక్టివిటీ బలోపేతం కావడం పుణె నగరాభివృద్ధికి సరికొత్త వేగాన్ని అందించనుంది" అని మోదీ అన్నారు.

ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం

మెట్రో లైన్ కోసం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య నమూనా (పీపీపీ)ను అనుసరించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. "ఈ మెట్రో ప్రాజెక్టు ప్రభుత్వ-ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో నిర్మించారు. ఇది దేశ పురోగతిని మరింత వేగవంతం చేసే విజయవంతమైన నమూనా. మిత్రులారా, ఈ రోజు భారతదేశంలోని ప్రతి పౌరుడు, యువతీ యువకులు వికసిత్ భారత్ నిర్మాణానికి పూర్తి అంకిత భావంతో పనిచేస్తున్నారు" అని ప్రధాని మోదీ అన్నారు.



మెట్రోలను భారీగా విస్తరించాం!

గడచిన 10-12 ఏళ్లలో భారతదేశ మెట్రో నెట్ వర్క్ విస్తరణ గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "2014లో 248 కి.మీ ఉన్న మెట్రో నెట్ వర్క్ ప్రస్తుతం దాదాపు 1,200 కి.మీ మేర పెరిగింది. 2014లో మెట్రో సేవలు కేవలం 5 నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండేవి. కానీ నేడు దేశవ్యాప్తంగా 26 నగరాల్లో మెట్రో నడుస్తోంది. ఇప్పుడు ప్రతిరోజూ కోటి మందికి పైగా ప్రజలు మెట్రోల్లో ప్రయాణిస్తున్నారు" అని మోదీ పేర్కొన్నారు. మోదీ ప్రారంభించిన ఈ పుణె మెట్రో లైన్- 'పింక్ లైన్ మాన్ , డిస్ట్రిక్ట్ కోర్ట్ మెట్రో స్టేషన్లను కలుపుతుంది. ఈ కారిడార్ హింజేవాడి ఐటీ హబ్ , శివాజీనగర్ మధ్య మెట్రో కనెక్టివిటీని అందిస్తుంది. దీని వల్ల రోజూ వేలాది మందికి ప్రయాణం మరింత సులువు అవుతుంది.

ఇరు దేశాల మధ్య సంబంధాలు కాలపరీక్షకు తట్టుకుని నిలబడ్డాయ్

మొదటి పేజీ తరువాయి

భారత్- రష్యా మధ్య ఉన్న సంబంధాలను బయటి శక్తులు మార్చలేవని రష్యా తెలిపింది. ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులు మారుతున్నప్పటికీ ఇరు దేశాల సంబంధాలు కాల పరీక్షకు తట్టుకుని నిలబడ్డాయని పేర్కొంది. భారత్-రష్యా సంబంధాలు కేవలం కొన్ని దశాబ్దాల దౌత్య ఒప్పందాలకే పరిమితం కాలేదని, శతాబ్దాల నాటి ప్రజల మధ్య సంబంధాల్లో ఇవి బలంగా నాటుకుపోయాయని అభిప్రాయపడింది. దిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరిగిన రష్యన్ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి పెట్రో సిజోవ్ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

గాంధీ, టాల్‌స్టాయ్ లేఖల గురించి ప్రస్తావన

భారత్- రష్యాల సుదీర్ఘ చారిత్రక సంబంధానికి నిదర్శనంగా మహాత్మా గాంధీ, ప్రముఖ రష్యన్ రచయిత లియో టాల్‌స్టాయ్ మధ్య జరిగిన లేఖల మార్పిడిని ప్రస్తావించారు, ఇండియాలోని రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధి పెట్రో సిజోవ్. భారత జాతిపిత మహాత్మా గాంధీ టాల్‌స్టాయ్‌ను తన గురువుగా భావించేవారని అన్నారు. వీరిద్దరూ ఎప్పుడూ ప్రత్యక్షంగా కలుసుకోకపోయినా లేఖల ద్వారా ఎంతో అనుబంధాన్ని పంచుకున్నారని స్పష్టం చేశారు. ఇది ఇరు దేశాల మధ్య ఉన్న ప్రజల సంబంధాలకు ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. రష్యాలో ఇండియన్ సినిమాలకు, భారత్‌లో రష్యన్ బ్యాలెట్ నృత్యానికి ఉన్న ఆదరణ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో సాంస్కృతిక మార్పిడి ఎంత విడదీయరాని భాగమో తెలియజేస్తుందని అభిప్రాయపడ్డారు. రష్యా- భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఇండియాలో పలు సంగీత, కళాత్మక, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని తమ దేశం యోచిస్తోందని వెల్లడించారు.

'మా సంస్కృతిని భారతీయ యువతకు పరిచయం చేస్తున్నాం'



ఇదిలా ఉండగా, భారత్‌లో రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ సతీమణి డయానా అలిపోవా సైతం ఇరు దేశాల సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారిక ప్రభుత్వ సంబంధాల కంటే సాంస్కృతిక దౌత్యం ప్రజలకు మరింత చేరువవుతుందని అభిప్రాయపడ్డారు. ఇది ఒకరితో ఒకరు నేరుగా కనెక్ట్ అయ్యే బంధాన్ని ఏర్పరుస్తుందని పేర్కొన్నారు. లైవ్ పెర్ఫార్మెన్స్‌ల ద్వారా భారతీయ యువతకు తమ సంస్కృతిని పరిచయం చేయడానికి రష్యా ప్రయత్నాలు చేస్తోందన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో భారతీయ యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి దిల్లీలోని పాఠశాలలతో కలిసి పనిచేస్తోందని చెప్పారు.

అమెరికా సాయాన్ని కోరిన జెలెన్‌స్కీ

ఉక్రెయిన్‌లోని కీలక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని రష్యా సోమవారం రాత్రి జరిపిన భారీ దాడుల్లో 29 మంది మరణించగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ క్రమంలో మాస్కో చర్యలను గమనించి, కీవ్ వైమానిక రక్షణకు మరింత మద్దతు పెంచాలని అమెరికాకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ విజ్ఞప్తి చేశారు. గగనతలాన్ని రక్షించుకోవడానికి ఉక్రెయిన్‌కు నిరంతర సహాయం అవసరమని అన్నారు. నిజాయతీ, విశ్వసనీయమైన ప్రక్రియ ద్వారా శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలని అగ్రరాజ్యానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో జెలెన్‌స్కీ పోస్ట్ పెట్టారు. "సోమవారం రాత్రి ఉక్రెయిన్‌పై రష్యా 89 డ్రోన్లు, 17 బాలిస్టిక్ క్షిపణులు, 59 క్రూయిజ్ క్షిపణులను ప్రయోగించింది. ప్రధానంగా పలు ప్రాంతాల్లోని విద్యుత్ కేంద్రాలు, సబ్‌స్టేషన్లతో సహా ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంది. దీం

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. తెలుగు దినపత్రిక

ఆశా వర్కర్లకు రూ.18 వేల కనీస వేతనం ఇవ్వాలి

– డిసెంబర్ 15 నుంచి ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె
– సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్

(సంగారెడ్డి మండలం) నవంబర్ 3 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల కనీస వేతనాన్ని ఫిక్స్‌డ్‌గా నిర్ణయించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే డిసెంబర్ 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని ఆయన తెలిపారు.

ఈ మేరకు స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారికి ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు.

ఈ సందర్భంగా వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు కనీస వేతనాలు లేకుండా తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. గతంతో పోలిస్తే ఆశా వర్కర్లపై పని భారం విపరీతంగా పెరిగిందని, పారితోషికంతో పాటు పారితోషికం లేని అనేక అదనపు పనులను కూడా ప్రభుత్వం వారితో చేయిస్తోందని అన్నారు. అయినప్పటికీ వారికి అందాల్సిన పారితోషికాలు కూడా సకాలంలో పూర్తిస్థాయిలో అందడం లేదని ఆరోపించారు.

కరోనా మహమ్మారి సమయంలో ఆశా వర్కర్లు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఇంతటి బాధ్యతలు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ల వేతనాలను ఇప్పటికీ పెంచకపోవడం దుర్మార్గమన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు రూ.18 వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

అలాగే ఆశా వర్కర్లకు హెల్త్ కార్డులు, రూ.5 లక్షల ప్రమాద బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక



భద్రతా సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అన్నారు.లేనిపక్షంలో డిసెంబర్ 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెలోకి వెళ్తారని వి. ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొండమ్మ మృతదేహాన్ని నివాళులర్పించిన త్రిపురారం మండల నాయకులు

త్రిపురారం మండలం నవంబర్ 3 ప్రజా న్యూస్ నెట్వర్క్ రిపోర్టర్ గాసిరాం

త్రిపురారం మండల కేంద్రంలోని భువనగిరి జానయ్య తల్లి గారు కొండమ్మ గారు అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ నిడుమనూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి గారు, నాగార్జునసాగర్ మాజీ యూత్ కాంగ్రెస్



అధ్యక్షులు కసిరెడ్డి నరేష్ గారు, త్రిపురారం మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పోతనబోయిన రవి గారు మరియు త్రిపురారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుముల వెంకట రెడ్డి గారు వారితోపాటు సీనియర్ నాయకులు అనుముల అనంత రెడ్డి గారు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది

మంత్రి దామోదర రాజనర్సింహపై అసత్య ప్రచారాలు తగవు మీడియా కథనాలను ఖండించిన వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టి బాబు).

ప్రజా న్యూస్ నవంబర్ 03 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)

రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహపై మీడియాలో వస్తున్న కథనాలను అందోల్‌జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టి బాబు) తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలోని ఓ హోటల్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మధ్య వాగ్వాదం జరిగిందంటూ ప్రచారమవుతున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని, అవి పూర్తిగా నిరాధారమైనవని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా చిట్టి బాబు మాట్లాడుతూ, తమ నాయకుడిపై జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు విశ్వసించరన్నారు. రాజకీయ నాయకుల మధ్య వ్యక్తిగత విమర్శలకు బదులుగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై చర్చ జరగాలని సూచించారు. అందోల్ నియోజకవర్గంలో ఇప్పటికే రూ.2,000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ప్రజల సంక్షేమం కోసం మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించిన నాయకుడి పట్ల గౌరవం, కృతజ్ఞత కలిగి ఉండాలని ఆయన హితవు పలికారు. బీఫాం ఇచ్చి



రాజకీయంగా ప్రోత్సహించిన నాయకుడి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. లేనిది ఉన్నట్టుగా ప్రచారం చేయడం కొందరికి అలవాటుగా మారిందని, ఇకనైనా ఇలాంటి అసత్య ప్రచారాలకు స్వస్తి పలకాలని కోరారు.రాజకీయాల్లో పదవులు రావడం, ఎదగడం సహజమని, అయితే ఆ ఎదుగుదలకు బాటలు వేసిన నాయకుడి పట్ల విధేయత, కృతజ్ఞత ఎప్పటికీ



మరచిపోకూడదని సూచించారు. తమ నాయకుడు దామోదర రాజనర్సింహ గౌరవానికి భంగం కలిగించేలా అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని, ఆయన నాయకత్వాన్ని విమర్శలతో తగ్గించలేరని, ఆయనను అభిమానించే కార్యకర్తలు, నాయకుల ఆత్మగౌరవాన్ని తక్కువగా అంచనా వేయవద్దని చిట్టి బాబు స్పష్టం చేశారు.

కంది కేంద్ర కారాగారాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు

(సంగారెడ్డి మండలం) నవంబర్ 3 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు ఈరోజు కంది కేంద్ర కారాగారాన్ని సందర్శించి, జైలులోని ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, న్యాయ సహాయం మరియు వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా జైలులోని వివిధ విభాగాలను సందర్శించి ఖైదీలతో నేరుగా మాట్లాడారు. ఖైదీలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని, తమకు సంబంధించిన న్యాయపరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు.

ఖైదీలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేయాలని, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి తెలిపారు. ఖైదీలలో చట్టంపై అవగాహన



పెంపొందించడంతో పాటు, విడుదల అనంతరం సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డంప్ యార్డ్ నిర్వహణ లోపాలపై అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే . .

- అధికారులు, ఎంకేపల్లి గ్రామస్థుల తో కలిసి డంప్ యార్డ్ ను సందర్శించిన చింతా ప్రభాకర్.

- గ్రామస్థుల గోసను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది

(సంగారెడ్డి మండలం) నవంబర్ 3 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

దీపావళి పండగ లోపు గ్రామస్తుల సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించడం జరిగింది. మున్సిపల్ అధికారుల నిర్వహణ లోపం వల్ల చెత్త రోడ్లపై పేరుకోవటం కుక్కల స్వైర విహారం పెరగటం గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గం గుండా పందులు పశువుల స్వైర విహారం. కుక్కల స్వైరవిహారం తో విద్యార్థులు, మహిళలు, పాదచారులు అందరూ భయాందోళన చెందుతున్నారు. చెత్త రోడ్ల పైకి రాకుండా డంపు యార్డ్ లో మాత్రమే వేయాలని అధికారులను ఆదేశించారు.

వర్షపు నీరు కలుషితమై దగ్గరిలోని రెండు చెరువులలో విధ్వంసం జరుగుతోంది. మత్స్యకారులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. . ఈ రెండు చెరువులు కూడా గంగకత్వ కాలువకు టెయిల్ ఎండ్ పాండ్స్. కలుషిత జలాలు చెరువుల్లో కలవకుండా పనులు చేపట్టాలని సూచించారు. ఇదే కాకుండా భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశించారు.తరచూ యాక్సిడెంట్స్ జరుగుతుండటం తో , ఎంకేపల్లి చౌరస్తా లో లైట్స్ ఏర్పాటు చేయాలని మునిసిపల్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంకేపల్లి గ్రామ యువత, మాజీ సర్పంచ్లు రాములు, శేఖర్, గ్రామ



పెద్దలు పాల్గొన్నారు.

మీూా చింత ప్రభాకర్ గారి తో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి గారు, కోడూరి రమేష్ , మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి , ఆత్మకూరు అమరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మండల నాయకులు పాల్గొన్నారు .

ప్రభుత్వ హాస్పిటళ్లలో కేన్సర్ పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సమీక్ష

- ఎంఎన్‌జే, నిమ్స్ హాస్పిటల్స్‌లో కేన్సర్ పేషెంట్లకు అందిస్తున్న వైద్య సేవలను మంత్రికి వివరించిన అధికారులు



ప్రజా న్యూస్ నవంబర్ 3 అందోల్ ప్రతినిధి మహమ్మద్ అబేద్)



జిల్లాల్లో ఏర్పాటు చేసిన కీమో థెరపీ సెంటర్ల పనితీరుపై మంత్రి ఆరా

ఇటీవలే కేన్సర్‌ను నోటిఫయబుల్ (అఱీఱటఱ-ఖఎశ్రీవ) డిసీజ్‌గా ప్రకటించి, కేన్సర్ రిజిస్ట్రీ, పోర్టల్‌ను ప్రారంభించిన ప్రభుత్వం కేన్సర్ ప్రివెన్షన్, స్క్రీనింగ్, కేన్సర్ పేషెంట్లకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చ పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు, కేన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడు, ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా, ఇతర ఉన్నాతాధికారులు

ప్రతి ఓటును కాపాడేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం

: ఉత్తమ్ కుమార్ రెడ్డి

– ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల విశ్వాసం నిలబెట్టాలి
– ఓటు హక్కు పరిరక్షణ దేశ ప్రజాస్వామ్యానికి కీలకం



సూర్యాపేట జిల్లా, నవంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి..

ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగుతున్న ఉద్యమం దేశ ప్రజాస్వామ్య ప్రస్థానంలో కీలక ఘట్టమని రాష్ట్ర నీటిపారుదల, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల్లో తప్పులు, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపాలు, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఎన్నికల సంఘం విశ్వసనీయమైన సమాధానాలు ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనలు, ర్యాలీలు ఎన్నికల జవాబుదారీతనం అంశాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాయని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క ఓటరూ తన హక్కును కోల్పోకుండా రక్షణ చర్యలు ఉండాలని, ఓటర్ల జాబితాల సవరణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని స్పష్టం చేశారు. విభిన్న పార్టీలను ప్రజాస్వామ్య పరిరక్షణ అనే లక్ష్యంతో ఏకతాటిపైకి తీసుకురావడంలో రాహుల్ గాంధీ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రజాస్వామ్యంపై దాడి కాదని, దానిని మరింత బలోపేతం చేసే ప్రయత్నమని ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం, ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం అందరి బాధ్యతని పిలుపునిచ్చారు.

కుప్పంలో టీడీపీ క్లీన్ స్వీప్.. వైసీపీకి సున్నా

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి విజయాల బాటలో పయనిస్తోంది. ముఖ్యంగా, చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థులు అఖండ విజయం సాధించారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 32 వార్డులను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేశారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కలేదు. కనీసం ఖాతా కూడా



తెరవకపోవడంతో ఆ పార్టీకి కుప్పంలో తీవ్ర నిరాశ ఎదురైంది. కుప్పం ఫలితం టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. కుప్పంలో టీడీపీ సాధించిన ఈ ఘన విజయంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. ఫలితాలు వెలువడిన వెంటనే పలుచోట్ల బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

మూడు రోజుల్లో పట్టభద్రుల ఓటరు నమోదు పూర్తి చేయాలి

. ఎమ్మెల్యే బిఎల్ఆర్.



మిర్యాలగూడ,నవంబర్ 03(ప్రజా న్యూస్ నెట్‌వర్క్ పి వెంకటయ్య)
రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు ప్రక్రియను మూడు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్పంచులు,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వీడియో కాల్ ద్వారా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గ్రామాలు,పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కల్పించి అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఈ నెల 6న మంత్రుల పర్యటన

ఈ నెల 6వ తేదీన మిర్యాలగూడ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు వెల్లడించారు. రాబోయే రెండేళ్లలో మిర్యాలగూడ నియోజకవర్గ రూపురేఖలు మార్చేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రతి నాయకుడు, ప్రజాప్రతినిధి, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

– మిర్యాలగూడ రోడ్డులో ఘటన.. వెంటనే స్పందించిన పోలీసులు

– ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు.. పోలీసుల సమయస్ఫూర్తికి ప్రశంసలు



హుజూర్‌నగర్ మండలం, నవంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి..
హుజూర్‌నగర్ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ఉన్న వైఎల్ఎన్ఎస్ వేబ్రిడ్జి వద్ద ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. ఘటనతో రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగే పరిస్థితి ఏర్పడగా, సమాచారం అందుకున్న హుజూర్‌నగర్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని సమయస్ఫూర్తితో అంచనా వేసి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టారు. బోల్తాపడిన ట్రాక్టర్‌ను పక్కకు తొలగించే ఏర్పాట్లతో పాటు అందులో ఉన్న ధాన్యాన్ని మరో ట్రాక్టర్‌లోకి లోడ్ చేసే పనులను పర్యవేక్షించారు. పోలీసుల తక్షణ స్పందనతో ట్రాఫిక్‌ను పునరుద్ధరించి వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పరిస్థితిని చక్కదిద్ది ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించిన హుజూర్‌నగర్ పోలీసుల సమయస్ఫూర్తి, బాధ్యతాయుతమైన సేవలను పలువురు అభినందిస్తున్నారు.

ఉప్పల్ డివిజన్ చర్చ్ కాలనీలో నిర్వహించిన అల్ సోల్స్ డే

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి



హైదరాబాద్ ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ నవంబర్ 03 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):
ఈ సందర్భంగా మన మధ్య లేని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం, ధైర్యసాహసాలు ప్రసాదించాలని ప్రార్థించారు.
మన జీవితాల్లో చెరగని ముద్ర వేసి వెళ్లిపోయిన వారిని స్మరించుకోవడం మన బాధ్యత. వారి జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మన హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి అని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో
చర్చి ఫాదర్ ఫాదర్ అంబ్రోస్, చర్చి కాలనీ అధ్యక్షులు జాన్ విల్సన్, రామనాపురం అధ్యక్షులు రత్నారెడ్డి, చర్చి కాలనీ ఉపాధ్యక్షులుగా ప్రవీణ్ కుమార్ భాస్కర్, ఆంథోనీ రెడ్డి, రాయన్న, చిన్నారావు, డేవిడ్, విజయ్, కార్తీక్, జ్ఞాన్ రెడ్డి, వినోద్, వినయ్, రాజు, జార్జ్ మరియు కిరణ్, సుధాకర్,లూర్డ్ రెడ్డి, బల్తా రెడ్డి, రాజు, మర్రెడ్డి, థామస్, బాల షోరెడ్డి, బాలస్వామి,సతీష్, రాజు, ఆరోగ్య మేరీ,రోజ్ మేరీ తదితరులు పాల్గొన్నారు

ఉమ్మడి మెదక్‌లో 48 ప్రభుత్వ పాఠశాలల దత్తత

: చౌటకూర్‌లో డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించిన సినీనటి మంచు లక్ష్మి



(ప్రజా న్యూస్నవంబర్ 3 ఆందోల్ ప్రతినిధి మహమ్మద్ ఆబేద్)
గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని ప్రముఖ సినీ నటి, 'టీచ్ ఫర్ చేంజ్' ఎన్జీవో వ్యవస్థాపక చైర్‌పర్సన్ మంచు లక్ష్మి పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా చౌటకూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా తమ ఎన్జీవో ఆధ్వర్యంలో అత్యాధునిక హంగులతో ఏర్పాటు చేసిన డిజిటల్ స్మార్ట్ క్లాస్‌రూమ్‌ను రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.
48 బడుల్లో డిజిటల్ విద్యకు శ్రీకారం
విద్యా ప్రమాణాలను పెంచేందుకు తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 48 ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకున్నట్లు మంచు లక్ష్మి ఈ సందర్భంగా అధికారికంగా ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు సాంకేతిక పరిజ్ఞానంలో వెనుకబడకుండా ఉండేందుకు.. స్మార్ట్ ఎల్ఈడీ టీవీలు, డిజిటల్ లెర్నింగ్ బోర్డులు, ఆడియో-విజువల్ విద్యా పరికరాలతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూరుస్తున్నట్లు తెలిపారు.
విద్యార్థులతో ముచ్చటించిన నటిస్మార్ట్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించిన అనంతరం మంచు లక్ష్మి తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కాసేపు గడిపారు. డిజిటల్ బోర్డుల ద్వారా పాఠాలు సులభంగా అర్థమవుతున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చేయూతనివ్వాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు 'టీచ్ ఫర్ చేంజ్' స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన... బి ఆర్ ఎస్ నాయకులు

తెలంగాణ ట్రబుల్ షూటర్,రాష్ట్ర మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు గౌరవ శ్రీ తన్నీరు హరీష్ రావు గారిని ఈరోజు

హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, గుర్రంపోడు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ లో జరుగుతున్న పరిణామాల

గురించి,గ్రూపు రాజకీయాల గురించి,చర్చించి, సమస్యలను పరిష్కరించాలని కోరిన గుర్రంపోడు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ...



(nov - 03 ప్రజా న్యూస్ రిపోర్టర్)
ఈ సందర్భంగా హరీష్ రావు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ గారి నాయకత్వంలో చాలా బలంగా ఉంది,వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, గుర్రంపోడు మండలంలో గ్రూపు రాజకీయాలకు తావులేకుండా ఉండాలని,పార్టీ బలంగా ఉంది, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పార్టీని మరింత బలోపేతం చేయాలని,పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడిన ఉపేక్షించేది లేదని, అధిష్టానంతో మాట్లాడి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని,అధిష్టానం మీకు అండగా ఉంటుందని తెలిపారు... ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు,మాజీ వైస్ ఎంపీపీ వజ్జ ధనంజయ,సర్పంచులు జక్కుల భాస్కర్,పిల్లి ఉమారాణి అభినయ్,అందుగుల శ్రీను,చెవ్వు రమేష్, సింగం బాలకృష్ణ,మండల సీనియర్ నాయకులు నాగులవంచ నాగేశ్వరరావు,కామల రాములు,రామారావు,జక్కుల కిరణ్,కూనూరు సైదిరెడ్డి,దోటి గణేష్,నాయకులు,తదితరులు,పాల్గొన్నారు

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా హుజూర్‌నగర్‌లో పోలీసుల ఆపరేషన్ రోప్

– రైన్‌కోట్లు ధరించి రోడ్లపైకి.. ఆక్రమణల తొలగింపుతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

– ప్రజలకు ఇబ్బందులు కలగకూడదనే సంకల్పంతో పోలీసుల విధి నిర్వహణ.. చిరు వ్యాపారులకు కౌన్సెలింగ్





హుజూర్‌నగర్ మండలం, నవంబర్ 3, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :

హుజూర్‌నగర్ పట్టణంలో మంగళవారం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పోలీసులు నిర్వహించిన ఆపరేషన్ రోప్ ప్రజల సౌకర్యం, రహదారి భద్రత పట్ల వారి అంకితభావాన్ని చాటిచెప్పింది. వర్షం పడుతున్నా విధుల నుంచి వెనక్కి తగ్గకుండా రైన్‌కోట్లు ధరించి రోడ్లపైకి వచ్చిన పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కు అడ్డంకిగా మారిన ఆక్రమణలను తొలగించారు. దుకాణాల ముందు రహదారులపైకి తీసుకొచ్చిన సామగ్రి, అక్రమంగా ఏర్పాటు చేసిన నిర్మాణాలు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించి వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం వల్ల నిత్యం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని గుర్తించిన పోలీసులు ఆపరేషన్ రోప్‌ను చేపట్టారు. ఎస్ఐలు చలికంటి నరేష్, హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ ఆక్రమణలను తొలగించారు. రోడ్డుకు అడ్డంగా తోపుడు బండ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఎస్ఐ నరేష్, రూరల్ ఎస్ఐ హనుమాన్ నాయక్ కౌన్సెలింగ్ నిర్వహించారు. వ్యాపారులు తమ జీవనోపాధిని కొనసాగించడంతో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత స్థలాల్లోనే వ్యాపారాలు నిర్వహించాలని, రహదారులపైకి సామగ్రిని తీసుకురావద్దని స్పష్టం చేశారు. వాహనదారులు, పాదచారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ప్రజలకు అసౌకర్యం కలగకూడదనే లక్ష్యంతో పోలీసులు చూపిన చొరవ, విధి నిర్వహణలో ప్రదర్శించిన అంకితభావం అభినందనీయంగా నిలిచింది. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించి రాకపోకలు సజావుగా సాగేందుకు ఇలాంటి చర్యలను కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. రోడ్లపై ఆక్రమణలకు పాల్పడినా, ట్రాఫిక్‌కు అడ్డంకులు సృష్టించినా నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

ముందే వచ్చిన కాలుష్య సంక్షోభం.. ఢిల్లీకి పాక్ పొగ సెగ



పండుగల సీజన్ సమీపిస్తుండగా, దేశ రాజధాని ఢిల్లీని మరోసారి వాయు కాలుష్యం కమ్మేసింది. గాలి నాణ్యత సూచీ (ూూ×) 300 మార్కును దాటడంతో 'వెరీ పూర్' కేటగిరీకి పడిపోయింది. దీపావళికి కొద్ది రోజుల ముందే ఈ పరిస్థితి నెలకొనడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. భారత్‌లోని పంజాబ్, హర్యానాలతో పాటు పొరుగున ఉన్న పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో పెద్ద ఎత్తున జరుగుతున్న వ్యవసాయ వ్యర్థాల దహనమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాకు చెందిన శాటిలైట్ డేటా ఈ వాస్తవాన్ని స్పష్టం చేస్తోంది. అక్టోబర్ 1 నుంచి 29 మధ్య పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఏకంగా 13,241 వ్యవసాయ వ్యర్థాల దహనాలను గుర్తించగా, అదే సమయంలో భారత పంజాబ్‌లో 3,158 దహనాలు నమోదయ్యాయి. వాయవ్య దిశ నుంచి వీస్తున్న గాలులు ఈ పొగను ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతానికి మోసుకొస్తున్నాయి. దీనికి తోడు, వాతావరణంలో ఉష్ణోగ్రతలు పడిపోవడం, గాలి వేగం మందగించడం వంటి కారణాలతో కాలుష్య కారకాలు గాలిలోనే చిక్కుకుపోతున్నాయి. స్థానిక కాలుష్యానికి ఈ పొగ తోడవడంతో పరిస్థితి మరింత దిగజారింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్' (జీఆర్ఏపీ) స్టేజ్-2ను అమలులోకి తెచ్చారు. దీని కింద, రోడ్లపై నీళ్లు చల్లడం, యాంటీ-స్మాగ్ గన్‌ల వినియోగం, నిర్మాణ కార్యకలాపాలపై కఠిన నిషేధం వంటి చర్యలు ముమ్మరం చేశారు. రాబోయే రోజుల్లో కూడా గాలి నాణ్యత ఇదే స్థాయిలో కొనసాగవచ్చని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా కాల్చడం వల్ల కాలుష్యం మరింత ప్రమాదకర స్థాయికి చేరే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ వ్యవసాయ అధికారి

(సంగారెడ్డి మండలం) నవంబర్ 3: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల వ్యవసాయ అధికారి (హీూ) జి. రమేష్ రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. మంగళవారం మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో సదాశివపేట మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఈ ట్రాప్ నిర్వహించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.ఫిర్యాదుదారుడి అల్లుడికి చెందిన ఎరువుల వ్యాపారాన్ని ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించేందుకు వ్యవసాయ అధికారి మొత్తం రూ.30 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ పేర్కొంది. ఇందులో భాగంగా గత అక్టోబర్ 19న రూ.10 వేల లంచం తీసుకున్నారని, మిగిలిన రూ.20 వేల కోసం డిమాండ్ చేయడంతో ఫిర్యాదుదారుడు ఏసీబీని ఆశ్రయించినట్లు తెలిపింది.మంగళవారం మిగిలిన రూ.20 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి వ్యవసాయ అధికారి జి. రమేష్‌ను పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచి రూ.20 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా తన విధులను సక్రమంగా నిర్వహించకుండా అక్రమ లబ్ధి పొందేందుకు లంచం స్వీకరించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.నిందితుడిని హైదరాబాద్‌లోని గౌరవ ×× అదనపు ప్రత్యేక న్యాయమూర్తి, ూాజు & ూాజదీ కేసుల కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచినట్లు ఏసీబీ తెలిపింది.

లంచం అడిగితే ఏసీబీకి ఫిర్యాదు చేయండి

ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం అడిగితే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. అలాగే వాట్సాప్: 9440446106, Facebook: Telangana ACB, X: @Telangana ACB ద్వారా కూడా



సంప్రదించవచ్చని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న ఏసీబీ QR కోడ్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

ఎస్‌కేఎస్ ఫోర్క్‌లిఫ్ట్ సర్వీసెస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

పారిశ్రామిక రంగ అభివృద్ధికి, వ్యాపార విస్తరణకు నూతన సంస్థలు దోహదపడాలి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హైదరాబాద్ ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 03 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):

చర్లపల్లి పారిశ్రామికవాడలో ఎస్‌కేఎస్ ఫోర్క్‌లిఫ్ట్ సర్వీసెస్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో వస్తున్న నూతన అవకాశాలను యువ పారిశ్రామికవేత్తలు అందిపుచ్చుకోవాలని, నూతన వ్యాపార సంస్థలు ఏర్పాటు చేస్తూ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పారిశ్రామికవాడల్లో వ్యాపార సంస్థల అభివృద్ధి స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత బలాన్ని చేకూరుస్తుందని పేర్కొన్నారు. ఎస్‌కేఎస్ ఫోర్క్‌లిఫ్ట్ సర్వీసెస్ సంస్థ క్లూగాంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అధీకృత డీలర్‌గా మెటీరియల్ హ్యాండ్లింగ్ రంగంలో సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. సంస్థ యాజమాన్యం నాణ్యమైన సేవలతో వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ



కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినియోగదారులు, వ్యాపార భాగస్వాములు,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు నాడే వంగవీటి రాధా శుభవార్త వింటారు: పవన్ కల్యాణ్

రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తున్న విజయవాడ మేయర్ ఎన్నికల ఫలితాలపై డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ బలమైన విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమి మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ తన పుట్టినరోజు నాడే విజయవార్త వింటారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు నేడు రాధాకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ ఒక ప్రకటన విడుదల చేశారు.“జనసేన నాయకుడు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఈ జన్మదినం నాడే ఆయన శుభవార్త వింటారు. ఆయన నాయకత్వంలో విజయవాడ నగరం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందనే విశ్వాసం ఉంది. వంగవీటి రాధాకృష్ణ గారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నాను,“ అని పవన్ కళ్యాణ్ తన సందేశంలో పేర్కొన్నారు.మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో అందరి దృష్టి విజయవాడ మేయర్ పీఠంపైనే నిలిచింది. ఇక్కడ జనసేన–టీడీపీ–బీజేపీ కూటమి తరపున వంగవీటి రాధా బరిలో నిలవగా, వైసీపీ ఒంటరిగా పోటీ చేసింది. కాంగ్రెస్, వామపక్షాల మద్దతుతో మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు రంగంలోకి దిగడంతో ఇక్కడ ముక్కోణపు పోటీ నెలకొంది.ప్రస్తుతం వెలువడుతున్న కౌంటింగ్ సరళి ప్రకారం, అధికార కూటమి అభ్యర్థి వంగవీటి రాధా స్పష్టమైన ఆధిక్యంలో కొనసాగుతున్నారు. అనూహ్యంగా, ఏబీ వెంకటేశ్వరరావు రెండో స్థానంలో నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. వైసీపీ అభ్యర్థి, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మూడో స్థానానికి



పరిమితమయ్యారు. దీంతో కూటమి శ్రేణులు సంబరాలకు సిద్ధమవుతున్నాయి. పవన్ కల్యాణ్ ముందుగా చెప్పినట్టే రాధాకు పుట్టినరోజు కానుకగా విజయం దక్కనుందని వారు అభిప్రాయపడుతున్నారు.

‘దమ్కీలు ఇస్తే భయపడేవాళ్లం కాదు’..

అమిత్ షాకు మంత్రి అడ్లూరి కౌంటర్!

– అమిత్ షా పర్యటనపై మంత్రి అడ్లూరి విమర్శలు – తప్పులుంటే బయటపెట్టాలని కేంద్రానికి సవాల్

– దమ్కీలకు భయపడబోమని వ్యాఖ్య – ఎస్ఐఆర్‌తో ఓట్ల తొలగింపునకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపణ

– సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్

కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తప్పులు చేస్తే కేంద్ర హోంశాఖ చేతిలో ఉన్న అధికారాలతో వాటిని బయటపెట్టాలని సవాల్ విసిరారు. జనాలను పోగేసి దమ్కీలు ఇస్తే భయపడేవాళ్లు ఇక్కడ ఎవరూ లేరని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ పేరు చెబితే బీజేపీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. బడుగు, బలహీన వర్గాలు కాంగ్రెస్‌కు అండగా ఉన్నందునే వారి ఓట్లను తొలగించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను బీజేపీ ఉపయోగించుకుంటోందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వానికి నిజాయతీ ఉంటే ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని అడ్లూరి డిమాండ్ చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని వివిధ పార్టీలు కోరుతున్నా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఉద్దేశమేంటని నిలదీశారు. రాజ్యాంగం ద్వారా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రజలకు కల్పించిన ఓటు హక్కును హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా వెనుక అదానీ, అంబానీ ఉన్నారని మంత్రి ఆరోపించారు. దేశ సంపదను ఆ ఇద్దరు పారిశ్రామికవేత్తల చేతుల్లో పెడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎన్నికల ప్రక్రియపై బీజేపీని లక్ష్యంగా చేసుకుని అడ్లూరి చేసిన



వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

నగరి, పుత్తూరులో పలు వార్డులు గెలుచుకున్న వైసీపీ..

కూటమిపై రోజా ఫైర్



నగరి, పుత్తూరు మున్సిపాలిటీల్లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు పలు వార్డుల్లో విజయం సాధించారు. నగరి మున్సిపాలిటీ పరిధిలో 7 వార్డులను వైసీపీ కైవసం చేసుకోగా, పుత్తూరులో 4 వార్డుల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. నగరిలో 3, 15, 18, 23, 26, 28, 38 వార్డులతో పాటు, పుత్తూరులో 4, 27, 29, 36 వార్డుల్లో వైసీపీ అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు.ఈ సందర్భంగా గెలుపొందిన అభ్యర్థులు మాజీ మంత్రి రోజాను కలిశారు. ఈ సందర్భంగా విజేతలను రోజా అభినందించారు. అనంతరం రోజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల నామినేషన్ల సమయంలో రౌడీయిజం, గూండాయిజంతో తమ పార్టీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారని ఆమె ఆరోపించారు. మూడు పార్టీలు కలిసి వైసీపీపై పోటీ చేశాయని, అయినప్పటికీ తమ అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలవడం సంతోషంగా ఉందని అన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని రోజా మండిపడ్డారు. పోలీసులు, అధికారులను అడ్డుపెట్టుకుని కూటమి ప్రభుత్వం విజయాలు సాధించిందని విమర్శించారు. ఇన్ని ఇబ్బందులు పెట్టినా వైసీపీ ఓటు బ్యాంకు చెక్కుచెదరలేదని ఆమె స్పష్టం చేశారు. 2029 ఎన్నికల్లో రౌడీ రాజకీయాలకు ప్రజలు ఓటుతోనే సమాధానం చెబుతారని, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని రోజా ధీమా వ్యక్తం చేశారు.

వాసిరెడ్డి పద్మ కూతురు మేఘన ఘన విజయం



ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో వాసిరెడ్డి మేఘన ఘన విజయం సాధించారు. ఆమె తన సమీప ప్రత్యర్థిపై 540 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మేఘన ఏపీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ కుమార్తె కావడంతో ఈ గెలుపు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.మేఘన ఫలితం వెలువడగానే జనసేన, కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. ఆమె గెలుపు పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. కాగా, వాసిరెడ్డి పద్మ గతంలో వైసీపీలో క్రియాశీలకంగా ఉండేవారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో జగ్గయ్యపేట టికెట్ ఆశించిన ఆమెకు పార్టీ నుంచి అవకాశం లభించలేదు. అప్పటి నుంచి ఆమె పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమె కుమార్తె జనసేన పార్టీ తరఫున పోటీ చేసి కౌన్సిలర్‌గా గెలవడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఉద్యమం చేసి బతుకు ఆగం చేసుకున్నా..

సూసైడ్ నోట్ రాసి తెలంగాణ ఉద్యమకారుడి బలవన్మరణం



తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఓ కార్యకర్త ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్ గౌడ్ (40), సోమవారం ఓ వ్యవసాయ క్షేత్రంలో చెట్టుకు ఉరివేసుకుని కనిపించారు. ఆయన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) డైరెక్టర్‌గా కూడా పనిచేస్తున్నారు.కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం.. లక్ష్మణ్ గౌడ్ తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిలో ఉన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చేసిన అప్పులకు తోడు, ఇటీవలి కాలంలో పంట నష్టాలు రావడంతో ఆయన అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఆయనకు నాలుగు ఎకరాల సొంత భూమి ఉండగా, మరో ఆరు ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. అయితే, పంటలు నష్టపోవడంతో బంధువులు, ప్రైవేట్ ఫైనాన్షియర్ల నుంచి అప్పులు తీర్చాలంటూ ఒత్తిడి పెరిగింది. ఈ రుణభారంతోనే ఆయన ఆత్మహత్య చేసుకున్నారని భార్య స్వప్న పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆత్మహత్యకు ముందు లక్ష్మణ్ గౌడ్ తన సెల్ ఫోన్‌లో ఒక నోట్ రాశారు. “తండ్రి కష్టపడి చదివిస్తే, ఉద్యమంలో పాల్గొని జీవితాన్ని పాడుచేసుకున్నాను. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యమకారుల బతుకులు మారలేదు“ అని అందులో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్య, ఇద్దరు పిల్లలకు క్షమాపణలు చెప్పారు.లక్ష్మణ్ గౌడ్ విద్యార్థి దశ నుంచే టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) యువజన విభాగంలో పనిచేసి, ఆ తర్వాత జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన వ్యక్తి ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడంపై స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

హైదరాబాద్ శివార్లలో అక్రమ బోర్లను టార్గెట్ చేసిన హైడ్రా



హైదరాబాద్, దాని శివారు ప్రాంతాల్లో అక్రమంగా భూగర్భ జలాలను తోడేస్తూ సాగిస్తున్న నీటి వ్యాపారంపై హైడ్రా (HYDRAA) ఉక్కుపాదం మోపుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా బోర్లు వేసి, నీటిని ట్యాంకర్ల ద్వారా అమ్ముకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా, సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం భారీ ఆపరేషన్ చేపట్టింది.ఈ ఆపరేషన్‌లో భాగంగా తెల్లాపూర్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో 7 అక్రమ బోర్‌వెల్‌లను పైపులతో సహా తొలగించి, వాటిని పూర్తిగా పూడ్చివేసింది. అలాగే, నీటి నిల్వ కోసం నిర్మించిన 6 భారీ వాటర్ సంపులను కూడా అధికారులు ధ్వంసం చేశారు. నీటి రవాణాకు ఉపయోగిస్తున్న ట్యాంకర్లను సీజ్ చేసి, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేశారు.భూగర్భ జలాలు అడుగంటిపోకుండా కాపాడటంతో పాటు, స్థానిక ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా చూసేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గత కొంతకాలంగా నీటి ట్యాంకర్లు అతివేగంగా, నిర్లక్ష్యంగా ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని, తమ ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని పలు కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల వాసులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో హైడ్రా ఈ చర్యలకు ఉపక్రమించింది. హైడ్రా తీసుకుంటున్న చర్యలతో తమకు ప్రాణభయం తప్పిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటల సమీపంలో జరుగుతున్న అక్రమ నీటి దందాను పూర్తిగా అరికట్టాలని వారు కోరుతున్నారు. అనుమతులు లేని బోర్లపై నిఘా కొనసాగిస్తామని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక ||
04,నవంబర్ బుధవారం 2026

జగన్ పాలనను జనం మర్చిపోలేదు..

ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా తీర్పు కూటమికే

: పల్లా శ్రీనివాసరావు



రాష్ట్రంలోని పురపాలక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి చారిత్రక విజయం దిశగా దూసుకుపోతోంది. దాదాపు 95 శాతం స్థానాలను కైవసం చేసుకుని, ప్రభుత్వంపై ప్రజలకున్న అచంచల విశ్వాసాన్ని మరోసారి నిరూపించుకుంది. ఈ అపూర్వ విజయంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనకు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు తమ ఓటు ద్వారా సంపూర్ణ ఆమోదముద్ర వేశారని ఆయన పేర్కొన్నారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విజయం కూటమి కార్యకర్తల అహర్నిశల శ్రమకు, ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి దక్కిన గుర్తింపు అని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనా దక్షత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిబద్ధత, యువనేత నారా లోకేశ్ దార్శనికతతో పాటు రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై ప్రజలకున్న తిరుగులేని విశ్వాసానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష తార్కాణమని పల్లా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీల మధ్య ఉన్న పటిష్టమైన ఐక్యతకు, రాష్ట్ర ప్రగతికి కేంద్రం అందిస్తున్న సహకారానికి ప్రజలు జై కొట్టారన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీల జెండాలను భుజాన మోసి, గెలుపు కోసం అలుపెరగకుండా పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో గెలుపొందిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

జగన్ విధ్వంస పాలనను ప్రజలు ఇంకా మర్చిపోలేదు

జగన్ సాగించిన ఐదేళ్ల విధ్వంస పాలనను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన తీర్పునే పురపాలక ఎన్నికల్లోనూ ప్రజలు పునరావృతం చేశారని, వైసీపీ పాలన పట్ల ప్రజల్లో ఆగ్రహం ఏమాత్రం తగ్గలేదని అన్నారు. ఇప్పటికైనా ఆ 'గొడ్డలి పార్టీ' తమ తప్పుడు, విష ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ఏకంగా 62 పిటిషన్లను కోర్టుల్లో దాఖలు చేసి అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు.
"ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ, ఎక్కడో ఏదో జరిగిపోయిందంటూ ఫేక్ ప్రచారాలతో ప్రజలను భయపెట్టాలని చూశారు. కానీ, ప్రజలు చాలా విజ్ఞులు. ఎవరు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారో, ఎవరు మోసం చేస్తున్నారో వారికి పూర్తి స్పష్టత ఉంది. అందుకే వైసీపీని మరోసారి చిత్తుచిత్తుగా ఓడించారు" అని పల్లా పేర్కొన్నారు.

బ్యాలెట్ అయినా.. ఈవీఎం అయినా.. తీర్పు ఒక్కటే

ఈ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరిగినా కూటమి పార్టీలకే ప్రజలు పట్టం కట్టారని, దీన్నిబట్టి ఈవీఎం అయినా, బ్యాలెట్ పేపర్ అయినా ప్రజల నమ్మకం కూటమిపైనే ఉందని నిరూపితమైందని పల్లా తెలిపారు. పులివెందుల, పుంగనూరు వంటి ప్రాంతాల్లో వైసీపీ సృష్టించిన ఘర్షణలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని వివరించారు. ఈ అద్భుత విజయం క్షేత్రస్థాయిలో శ్రమించిన కూటమి కార్యకర్తల కష్టానికి దక్కిన ఫలితమని, పార్టీల జెండాలు మోసి పోరాడిన ప్రతి కార్యకర్తకు సెల్యూట్ చేస్తున్నానని అన్నారు.

సంక్షేమం, అభివృద్ధే విజయానికి బాటలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'సూపర్ సిక్స్' హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తుండటమే ఈ విజయానికి ప్రధాన కారణమని పల్లా శ్రీనివాసరావు విశ్లేషించారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందించే 'దీపం 2.0' వంటి పథకాలు ప్రజల్లో ప్రభుత్వానికి కొండంత నమ్మకాన్ని పెంచాయన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అమరావతి, పోలవరం పనులను వేగవంతం చేయడం, పారిశ్రామిక ప్రగతికి బాటలు వేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికే రావడం కూటమి నాయకత్వంపై పారిశ్రామికవేత్తలకున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ గెలుపుతో తమపై బాధ్యత మరింత పెరిగిందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తామని, 2029లో మళ్లీ సగర్వంగా ప్రజల ముందుకు వస్తామని పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు.

మురసు తుపాను

: ఏపీకి అండగా ఉంటామన్న అమిత్ షా.. కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు

మురసు తుపాను నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న తక్షణ సహాయానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర బృందాలతో రాష్ట్ర యంత్రాంగం పూర్తి సమన్వయంతో పనిచేస్తోందని, ప్రజల భద్రతే లక్ష్యంగా సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని ఆయన వెల్లడించారు.అంతకుముందు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫోన్ చేసి మురసు తుపాను ప్రభావం, క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆరా తీశారు. ఈ కష్టకాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ఇప్పటికే జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాలు (NDRF, SDRF) తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తున్నాయని అమిత్ షా తెలిపారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, ఏపీ ప్రజలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని ఆయన అన్నారు.అమిత్ షా భరోసాపై స్పందించిన



ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర బృందాలతో కలిసి రాష్ట్ర యంత్రాంగం సహాయక చర్యలు, రహదారుల పునరుద్ధరణ పనులు వేగంగా చేపడుతోందని వివరించారు. అందరి సమష్టి కృషితో వీలైనంత త్వరగా రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పుతామని, ప్రజల భద్రతకు సంపూర్ణ భరోసా ఇస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విధంగా, తుపాను సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ధైర్యం కల్పిస్తున్నాయి.

క్రమంగా బలహీనపడనున్న 'మురసు'!

ఈ ఉదయం ఒంగోలు సమీపంలో తీరం దాటిన మురసు తీవ్ర తుపాను ప్రస్తుతం దక్షిణ కోస్తాంధ్ర తీరంపై కేంద్రీకృతమై ఉందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపాను ఉత్తర-వాయవ్య దిశగా కదులుతూ క్రమంగా బలహీనపడుతుందని వివరించింది. అయితే, దీని ప్రభావంతో నవంబర్ 3న కోస్తాంధ్ర, యానాం, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.వాతావరణ శాఖ అంచనా ప్రకారం, నేటి మధ్యాహ్నానికి ఇది తుపానుగా, అర్ధరాత్రికి తీవ్ర వాయుగుండంగా బలహీనపడనుంది. నేడు కోస్తాంధ్ర, తెలంగాణతో పాటు రాయలసీమ, దక్షిణ ఒడిశాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది. దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లో కూడా నవంబర్ 3, 4 తేదీలలో భారీ వర్షాలు పడతాయని ఐఎండీ పేర్కొంది.నవంబర్ 4న కోస్తాంధ్ర, యానాంలలో అతి భారీ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తుపాను ప్రభావం ఉన్న ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారిక ప్రకటనలను అనుసరించాలని అధికారులు సూచించారు. సురక్షిత ప్రాంతాలలో ఉండాలని, అనవసర ప్రయాణాలు చేయవద్దని హెచ్చరించారు.

విశాఖ మేయర్ పీఠం టీడీపీ కూటమి కైవసం..

వరుదు కల్యాణిపై భారీ ఆధిక్యంతో ముక్కా శ్రావణి విజయం

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి విజయ దుందుభి మోగించింది. రాష్ట్రంలోనే అతిపెద్ద నగరమైన విశాఖపట్నం మేయర్ పీఠాన్ని టీడీపీ అభ్యర్థి ముక్కా శ్రావణి కైవసం చేసుకున్నారు. తన సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి వరుదు కల్యాణిపై ఆమె 44 వేలకు పైగా ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల సరళిని పునరావృతం చేస్తూ, కూటమి అభ్యర్థులు కార్పొరేషన్ ఎన్నికల్లోనూ సత్తా చాటారు.
మంగళవారం వెలువడిన ఫలితాల్లో కూటమి ప్రభంజనం స్పష్టంగా కనిపించింది. మొత్తం 120 డివిజన్లు ఉన్న బృహత్ విశాఖ మహానగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో మేయర్ స్థానంతో పాటు, అత్యధిక డివిజన్లను కూడా కూటమి అభ్యర్థులే గెలుచుకున్నారు. దీంతో పాలకవర్గంపై కూటమి



పూర్తిస్థాయి పట్టు సాధించింది. ఈ గెలుపుతో విశాఖ నగరంలో టీడీపీ శ్రేణులు, కూటమి కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు.ఈ చారిత్రక విజయం అనంతరం ముక్కా శ్రావణి మీడియాతో మాట్లాడారు. "విశాఖ ఎప్పటికీ తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని మరోసారి రుజువైంది. నాపై నమ్మకం ఉంచి ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన నగర ప్రజలకు కృతజ్ఞతలు. ఈ గెలుపుతో మాపై బాధ్యత మరింత పెరిగింది. ప్రజల నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయబోము. విశాఖపట్నంను దేశంలోనే నంబర్ వన్ నగరంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం" అని ఆమె స్పష్టం చేశారు.విశాఖతో పాటు పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు కార్పొరేషన్‌లోనూ కూటమి జెండా ఎగరేసింది. ఇక్కడ జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు సత్తా చాటారు. ఆయన వైసీపీ అభ్యర్థిపై 44,665 ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించడం విశేషం. మొత్తం మీద, ప్రధాన నగరాల్లో ఘన విజయాలు సాధించడం ద్వారా ప్రజల మద్దతు తమకే ఉందని అధికార కూటమి మరోసారి చాటుకుంది.

ఇది సంబరాలకు కాదు, సేవకు సమయం

: పురపాలిక తీర్పుపై నారా లోకేశ్

పురపాలిక ఎన్నికల ఫలితాలు సంబరాలు చేసుకోవడానికి కాదని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు లభించిన అవకాశమని రాష్ట్ర మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న నేపథ్యంలో, ప్రజా తీర్పును తమ ప్రభుత్వం ఎంతో వినయంతో స్వీకరిస్తోందని, ఈ గెలుపు పట్ల తాము పొంగిపోవడంలేదని ఆయన పేర్కొన్నారు. పురపాలిక ఎన్నికల ఫలితాల ట్రెండ్ పై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు.గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతున్న సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమే ఈ విజయమని లోకేశ్ అభివర్ణించారు. ఈ విజయం కోసం సమష్టిగా కృషి చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కూటమి తరఫున గెలుపొందిన అభ్యర్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు."ఎన్నికలు ముగిశాయి. ఇక మా ఏకైక లక్ష్యం సేవ మాత్రమే. పార్టీలకు అతీతంగా ప్రతి పౌరుడికి సేవ చేస్తాం. ఇక్కడ అహంకారానికి ఎలాంటి తావులేదు" అని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ అసలైన బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు గతంలో కంటే



మరింత కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని, దానిని నిబద్ధతతో నెరవేరుస్తామని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉంది

: ఏపీఎస్డీఎంఏ అలర్ట్



దక్షిణ కోస్తాంధ్రపై ప్రభావం చూపుతున్న 'మురసు' తీవ్ర తుపాను కారణంగా రానున్న మూడు గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసి, ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం 'మురసు' తీవ్ర తుపాను గడిచిన 6 గంటల్లో గంటకు 6 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఇది బాపట్లకు 40 కి.మీ, ఒంగోలుకు 50 కి.మీ, విజయవాడకు 90 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో పోలవరం, కాకినాడ, ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే, మన్యం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరుతో పాటు నెల్లూరు, కడప, నంద్యాల జిల్లాల్లోనూ అక్కడక్కడా మోస్తరు వర్షాలు పడతాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ కీలక సూచనలు జారీ చేశారు. "భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లే ప్రమాదం ఉంది. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని దాటే ప్రయత్నం చేయవద్దు. ఆకస్మిక వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి" అని ఆయన స్పష్టం చేశారు. అయితే, 'మురసు' తుపాను క్రమంగా బలహీనపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ రోజు రాత్రి నుంచి ఈదురుగాలుల తీవ్రత కూడా తగ్గుముఖం పడుతుందని అంచనా వేశారు. అయినప్పటికీ, అధికార యంత్రాంగం నుంచి హెచ్చరికలు తొలగించే వరకు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

కంగ్రాట్స్ చంద్రబాబు టీమ్!: జగన్

- మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై స్పందించిన వైసీపీ అధినేత జగన్ - చంద్రబాబు, పోలీసులు, ఎస్ఈసీకి కంగ్రాట్స్ అంటూ వ్యంగ్యం

- ఇవి ఎన్నికలు కాదని, ఏకపక్షంగా జరిగిన సెలక్షన్లని ఆరోపణ - నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ప్రక్రియను హైజాక్ చేశారని విమర్శ

- ఎన్నికల సంస్కరణల ఆవశ్యకత స్పష్టమైందని వ్యాఖ్య

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న వేళ, వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. ఎన్నికల ప్రక్రియ ఏకపక్షంగా జరిగిందని ఆరోపిస్తూ, ఇవి ఎలక్షన్లు కావని, సెలెక్షన్లు అని ఆయన వ్యంగ్యం ప్రదర్శించారు.చంద్రబాబు, పోలీసులు, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి జగన్ వ్యంగ్యంగా అభినందనలు తెలిపారు. "ప్రతిపక్షానికి పోటీ చేసే అవకాశమే ఇవ్వకుండా ఎన్నికల్లో అద్భుతంగా ఎలా గెలవచ్చో నిరూపించినందుకు చంద్రబాబు టీమ్, పోలీసులు, ఎస్ఈసీకి కంగ్రాట్స్!" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.నామినేషన్ల దగ్గరి నుంచి మొదలుకొని స్క్రూటినీ, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ ఏజెంట్ల నియామకం, పోలింగ్ సరళి, పోలింగ్ శాతం, చివరకు కౌంటింగ్ వరకు ప్రతీ దశను అధికార పక్షం హైజాక్ చేసిందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోలేదని, అధికార పార్టీయే వారిని సెలెక్ట్ చేసిందని ఎద్దేవా చేశారు.ఈ పరిణామాల నేపథ్యంలో దేశంలో ఎన్నికల సంస్కరణలు ఎంత అవసరమో స్పష్టమవుతోందని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా వెలువడుతున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి భారీ విజయం దిశగా దూసుకెళుతుండగా, వైసీపీ అనేకచోట్ల పరాజయం పాలవుతున్న



నేపథ్యంలో జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.